# నమ్మితే మోసపోతాం

- రూ. 9వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాం
- మరో 48గంటలు కీలకం.. అందరూ కష్టపడి పనిచేయాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, పక్కన ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, నవంబర్ 28 : కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతామని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్సీపురం లక్ష్మీగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గాని రూ. 9వేల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు సమాన అభివృద్ధి చేశామన్నారు. ఈ యాభై రోజుల ఎన్నికల ప్రచారాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని వివరించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారని గుర్తు చేశారు.

మరో 48గంటలు మనకు కీలకమని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు సంవత్సరాలు కరోనాతో నష్టం జరిగినప్పటికీ ఆ నష్టం ప్రజలపై పడకుండా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ప్రజా సం క్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తనపై చేస్తున్న విమర్శలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు సిద్ధమయ్యారని, మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రభంజనం సృష్టించబోతున్నారని తెలిపారు. 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో ప్రజలు తృప్తిగా ఉన్నారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ల సహకారంతో ఉమ్మడి మెదక్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నిత్యం ప్రజల మనిషిగా ఉండి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఒకవేళ తాను ఎమ్మెల్యేగా ఉన్నా ఇంతలా ప్రజలకు చేరువగా ఉండలేనన్నారు. ప్రభుత్వ హామీలతో పాటు ఎమ్మెల్యే సొంతంగా ప్రవేశపెట్టిన నవరత్నాల మ్యానిఫెస్టోని కూడా అమలు చేస్తామన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పానగేశ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు సపన్‌దేవ్, శంకర్‌యాదవ్, అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, జగన్నాథ్‌రెడ్డి, దేవేంద్రచారి, రాకేశ్, కృష్ణకాంత్, ముత్యం, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

గుమ్మడిదల, నవంబర్ 28 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీవో ప్రాజెక్ట్ మేనేజర్ జయశ్రీరాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, కానుకుంటలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీవో ప్రాజెక్ట్ మేనేజర్ జయశ్రీరాజ్ పరిశీలించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ఐకేపీ అధికారులు పనిచేయాలని వారు సూచించారు. రవాణ చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. రికార్డులను రోజువారీగా నమోదు చేయాలని తెలిపారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట ఐకేపీ ఏపీఎం శివకుమార్ ఉన్నారు.

## పోలింగ్ సజావుగా జరగాలి

బొల్లారం, నవంబర్ 28: పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని సెక్టోరల్ అధికారులు తెలిపారు. మంగళవారం బొల్లారం మున్సిపల్‌లోని తాత్కాలిక కార్యాలయంలో కమిషనర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఎల్వోల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని, నిబంధనల మేరకు నడుచుకోవాలని బీఎల్వోలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు దిలీప్, సురేశ్, రవీందర్‌రెడ్డి, ఆర్వో శ్రీధర్, మేనేజర్ నిర్మల, ఏఈ శ్రీకాంత్ శానిటరి ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, బీఎల్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



బీఎల్వోలతో సమావేశం నిర్వహిస్తున్న సెక్టోరల్ అధికారులు

# హోరెత్తించిన ప్రచారాలు

బొల్లారం, నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు తెర పడింది. బొల్లారం మున్సిపల్‌లోని వెంకట్‌రెడ్డినగర్, బీసీ కాలనీ, గాంధీనగర్, లక్ష్మీనగర్, జ్యోతినగర్, ఐడిఏ బస్తీల్లో ప్రచారం చివరి రోజున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. కారు గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశా రు. మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మురంగా నిర్వహించారు. కేబీఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, బీరప్ప బస్తీల్లో కారు గుర్తుపై ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బీరప్పయాదవ్, వేణుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**కారు గుర్తుకే ఓటేయాలి**

అమీన్‌పూర్, నవంబర్ 28: మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట నుంచి నరేంద్ర కాలనీ వరకు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**మంగంపేటలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్**

జిన్నారం, నవంబర్ 28: మంగంపేటలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ యూత్ లీడర్ ఊట్ల రంజిత్ కుమార్ యూత్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. మంగళవారం పటాన్‌చెరులో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



అమీన్‌పూర్ : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




ఓల్డ్ ఆర్సీపురంలో ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి




అమీన్‌పూర్ : ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పటాన్‌చెరు : బీఆర్ఎస్‌లో చేరుతున్న భానూరు బీజేపీ సీనియర్ నాయకులు



జిన్నారం : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ యువజన నాయకుడు రంజిత్‌కుమార్



రామచంద్రాపురం : భారతీనగర్ డివిజన్ మ్యాక్‌సొసైటీలో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



మ్మడిదల : బ్యాండ్‌మేళాలతో కారుగుర్తుకు ఓటేయాలని ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గుమ్మడిదల : ఎమ్మెల్యే మద్దతుగా ప్రచారం..